## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చంపాపేట: విద్యుత్ మరమ్మతుల కారణంగా చంపాపేట విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్‌కో ఏఈ శ్రీనివాస్ తెలిపారు. చంపాపేట 33/11 కేవీ విద్యుత్ ఫీడర్ల పరిధిలో ఉదయం 10గంటల నుంచి 11గంటల వరకు కాలనీలలో శ్రీరామ్‌నగర్, శిఖరాఎన్‌క్లేవ్, నాగార్జున, ఆర్‌టీసీ, భానునగర్, కేశవనగర్, సింగరేణి, రాఘవేంద్ర కాలనీలలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

## నేడు బీఎస్‌ఎన్‌ఎల్ కస్టమర్ సర్వీస్ క్యాంప్

మన్సూరాబాద్: బీఎస్‌ఎన్‌ఎల్ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ ఆటోనగర్ (వనస్థలిపురం) కార్యాలయ ఆవరణలో బీఎస్‌ఎన్‌ఎల్ సర్వీస్ క్యాంపును శనివారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు నిర్వహిస్తున్నట్లు బీఎస్‌ఎన్‌ఎల్ డీజీఎం ఈ.దినేష్ తెలిపారు. బీఎస్‌ఎన్‌ఎల్ వివిధ సర్వీసుల వివరాలు, వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. వినియోగదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఆంజనేయ రథసేవ

చంచల్‌గూడ: సీతారామ కల్యాణ మహోత్సవంలో భాగంగా శుక్రవారం ఉప్పరిగూడ రామాలయంలోని సీతారామ సమేత ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాలను కుర్మగూడ, రెయిన్‌బజార్ డివిజన్ పరిధిలోని పురవీధుల్లో ఊరేగించారు. శ్రీ రామభక్త సమాజం ఆధ్వర్యంలో భజన కార్యక్రమం కొనసాగింది. మాజీ కార్పొరేటర్ సహదేవ్‌యాదవ్, బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు నిరంజన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని ఎంపీ ఈటలకు విజ్ఞప్తి


వినతిపత్రం అందజేస్తున్న సహదేవ్‌సింగ్ నగర్ కాలనీవాసులు

నాగోలు: జైపురికాలనీ పరిధిలోని శ్రీసహదేవ్‌సింగ్ నగర్ కాలనీవాసులు శుక్రవారం మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిశారు. తమ కాలనీలో భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేసి మురుగు సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. చుట్టు పక్కల కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ ఉన్నప్పటికీ... తమ కాలనీలో ఆ వ్యవస్థ లేక ఇబ్బందులు పడుతున్నామని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో సహదేవ్‌సింగ్ నగర్‌లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసేలా జలమండలి అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీని కలిసిన వారిలో నాగోలు కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్‌యాదవ్, బీజేపీ నేత పద్మారెడ్డిలతో పాటు కాలనీ అధ్యక్షుడు ఎం.నవీన్‌రెడ్డి, ట్రెజరర్ జి.శివశంకర్ తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీమహాలక్ష్మి యాగం



దిల్‌సుఖ్‌నగర్: వాసవీ కాలనీలోని అష్టలక్ష్మి దేవాలయంలో శుక్రవారం శ్రీమహాలక్ష్మి యాగంలో భాగంగా పాలతీర్థం, అష్టలక్ష్మి సమేత శ్రీమన్నారాయణస్వామికి అభిషేకం, తీరునక్షత్ర సందర్భంగా పాలకడలిలో అమ్మవారి ఆవిర్భావ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. తిరుప్పావై సేవా కాలం అనంతరం శరణా గతి గద్య అనుసంధానం (చేర్తి ఉత్సవం) తీర్థగోష్టి, సుద్ధ పుష్పార్చన చేశారు. ప్రధాన యాగశాలలో యజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు.


ఎల్‌బీనగర్‌లో పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీఐటీయూ నేతలు


మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్, ఎస్సీ విభాగం రాష్ట్ర కన్వీనర్ చంద్రశేఖర్


హయత్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో.. సర్కిల్ డీసీ తిప్పర్తి యాదయ్య

# స్ఫూర్తి ప్రదాత పూలే..

### ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు


హయత్‌నగర్‌లో పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నేతలు


హస్తినాపురంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

సామాజిక పరివర్తన పితామహుడు, మహతత్వవేత్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, వివిధ పార్టీల నేతలు తమ పరిధిలోని పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ.. పూలే వర్ణ వివక్ష వ్యతిరేక పోరాటానికి ఆద్యుడన్నారు. బహుజనోద్ధరణకు జీవితాంతం శ్రమించిన సామాజికవేత్త అని కొనియాడారు. పూలే ఆశయాల సాధన కోసం, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. – మన్సూరాబాద్


ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, టీపీసీసీ ప్రధానకార్యదర్శి చేకోలేకర్ శ్రీనివాస్


కొత్తపేటలో జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్..






ఎల్‌బీనగర్‌లో మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న రిటైర్డ్ జస్టిస్ ఈశ్వరయ్య, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్‌రెడ్డి, ముద్దగౌని లక్ష్మిప్రసన్నగౌడ్, అఖిల భారత గౌడ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూరెళ్ల వేములయ్యగౌడ్, ఉప్పల శ్రీనివాస్‌గుప్తా


హయత్‌నగర్‌లో.. మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి


చంపాపేటలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



సరస్వతినగర్ కాలనీలో నివాళులర్పిస్తున్న గడ్డిఅన్నారం బీఆర్‌ఎస్ నాయకులు


హయత్‌నగర్‌లో పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

# వేర్వేరు ప్రాంతాల్లో ముగ్గురు అదృశ్యం


లక్ష్మీప్రసన్న (ఫైల్)

హస్తినాపురం: వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు మహిళలు అదృశ్యమైన సంఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రశాంత్‌నగర్‌కాలనీలో నివాసం ఉంటున్న శింగు లక్ష్మీప్రసన్న(36) శుక్రవారం ఉదయం ఇంట్లో నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు, లక్ష్మీప్రసన్న భర్త హరిబాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

◆ మరో సంఘటనలో ....


సరిత (ఫైల్)

శ్రీకృష్ణానగర్‌కాలనీలో నివాసం ఉంటున్న నాగవరం సరిత(35) ఈనెల 10న ఉదయం వనస్థలిపురంలోని ఇంజినీరింగ్ కాలనీలో నివాసం ఉంటున్న తన సోదరుడు అనిల్ ఇంటికి వెళ్లింది. ఎంతకీ తిరిగి రాకపోవడంతో సరిత భర్త నాగేశ్వరరావు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

◆ పరీక్ష రాయడానికి వెళ్లిన డిగ్రీ విద్యార్థిని...


మమత (ఫైల్)

నాగోలు: పరీక్ష రాయడానికి వెళ్లిన డిగ్రీ విద్యార్థిని అదృశ్యమైన సంఘటన నాగోలు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సాయినగర్‌కాలనీ రోడ్ నం.3లో నివాసం ఉంటున్న కాట్రావత్ లాలు కుమార్తె కాట్రావత్ మమత(22) దిల్‌సుఖ్‌నగర్‌నగర్‌లోని శ్రీ సాయిడిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఈనెల 9న ఉదయం పరీక్షకు వెళుతున్నాని ఇంట్లో చెప్పి వెళ్లి రాత్రి వరకు ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు అమె సెల్‌ఫోన్‌కు ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్‌లో ఉడడంతో వెంటనే పరిసర ప్రాంతాలలో పాటు బంధువుల వద్ద విచారించిన ప్రయోజనం లేక పోవడంతో తండ్రి గురువారం రాత్రి నాగోలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకం గడువు పెంచాలి

### రాష్ట్ర వికలాంగుల హక్కుల సమితి అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాస్

చాదర్‌ఘాట్: రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు చివరి గడువును పెంచాలని రాష్ట్ర వికలాంగుల హక్కుల సాధన సమితి అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన మలక్‌పేటలో వికలాంగుల పార్కులో మాట్లాడుతూ... చాలా మంది దివ్యాంగులు కుల, ఆదాయ, సదరము సర్టిఫికెట్ల కోసం ఎంఆర్‌ఓ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. అవి ఇప్పటికీ రాలేదని, వరుసగా మూడు రోజులు సెలవు దినాలు నేపథ్యంలో ఈనెల చివరి వరకు అవకాశం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో నాగేశ్వరరావు, రాంచందర్, నాగభూషణము తదితరులు పాల్గొన్నారు.

## కడుపు నొప్పి భరించలేక మహిళ ఆత్మహత్య

నాగోలు: కడుపు నొప్పి భరించ లేక ఓ మహిళ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన నాగోలు పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మత్తుగూడలోని వీకే సిగ్నేచర్ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉండే చింతల లక్ష్మి(63) గత కొత్త కాలంగా కడుపు నొప్పి బాధపడుతోంది. శుక్రవారం ఉదయం టీ తాగి తన రూమ్‌లో వెళ్లి పడుకుంది. 9:30 సమయంలో కుటుంబ సభ్యులు లక్ష్మి డోర్ కొట్టగా ఎంతకి డోర్ తీయలేదు. ఇంట్లో ఉన్న మరో లాక్‌తో డోర్ ఓపెన్ చేసి చూడగా లక్ష్మి ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకొని కనిపించింది. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం మలక్‌పేటలోని యశోదా హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి మృతి చెందిందని తెలిపారు. లక్ష్మి కడుపు నొప్పి భరించలేక ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుందని కుమారుడు చంద్రశేఖర్ నాగోలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించాలి



సైదాబాద్‌లో నిరసన తెలుపుతున్న ముస్లింలు

సైదాబాద్: కేంద్ర ప్రభుత్వం వెంటనే వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించాలని పలువురు ముస్లింలు డిమాండ్ చేసారు. ముస్లిం పర్సనల్ లా బోర్డ్ పిలుపు మేరకు శుక్రవారం సైదాబాద్‌లో పలువురు ముస్లింలు నిరసనకు దిగారు. శుక్రవారం మధ్యాహ్నం ఉజాలేషా మసీద్‌లో ప్రార్థనల అనంతరం పెద్దసంఖ్యలో ముస్లింలు రహదారిపైకి వచ్చి నల్లజెండాలు, ప్లేకార్డులు చేతిలో పట్టుకొని బీజేపీ, ఆర్ఎస్ఎస్, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ బిల్లు ఉపసంహరించాలని, అది మతానికి వ్యతిరేకమని అన్నారు. ఈ బిల్లు ద్వారా వక్ఫ్ భూములను కాజేయడానికి కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



### సమాన అవకాశాలు దక్కినప్పుడే

# పూలేకు నిజమైన నివాళి

### టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్


బీజేఆర్ భవనంలో నివాళులర్పిస్తున్న మధుయాష్కీగౌడ్, బీసీ సంఘాల నాయకులు

దిల్‌సుఖ్‌నగర్: దేశంలోని 90 శాతం ఉన్న పేద వర్గాలకు వనరుల్లో, విద్యా, ఉద్యోగ తదితర అన్ని రంగాలలో సమాన అవకాశాలు లభించినప్పుడే మహాత్మా జ్యోతిరావు పూలేకు నిజమైన నివాళి అని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ పేర్కొన్నారు. కొత్తపేటలోని బీజేఆర్ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి, బీపీ మండల్ వర్ధంతి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజంలో అసమానతలకు వ్యతిరేకంగా జ్యోతిరావు పూలే సాగించిన పోరాటం చాలా గొప్పదన్నారు. జనాభా ప్రాతిపదికన ఉద్యోగాలలో అవకాశాలు లభించాలని బ్రిటిష్ పాలనలోనే పోరాటం చేసిన మహనీయులు పూలే అని కొనియాడారు.

**పూలే చూపిన మార్గంలోనే రాహుల్‌గాంధీ..**

◆ పూలే చూపిన మార్గంలోనే రాహుల్‌గాంధీ కూడా దేశంలో కులగణన జరగాలని డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. 90 శాతం ఉన్న పేద వర్గాలకు సంపదలలో సమాన వాటా లభించాలన్న లక్ష్యంతో పోరాటం చేస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ సూచన మేరకు రాష్ట్రంలోని రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కులగణన చేపట్టిందన్నారు. పేదల ఆస్తులైన ప్రభుత్వ భూములను రాయితీల రూపంలో కార్పొరేట్ సంస్థలు పొందుతున్నందున, ప్రైవేటు రంగంలోనూ రిజర్వేషన్స్ కల్పించాలని యూపీఏ హయాంలో తమ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. విద్యా హక్కు చట్టం తీసుకువచ్చి పేద వర్గాలకు విద్యను అందించాలన్న సంకల్పంతో యూపీఏ ప్రభుత్వం పనిచేసిందని తెలిపారు.

**ఈ సమాజంలో ఇంకా వివక్ష కొనసాగుతుంది..**

◆ కానీ నేడు దేశంలో పేదలు కడుతున్న పన్నులను సంపన్నులకు కేంద్రం దోచిపెడుతోందని విమర్శించారు. వారికి లక్షల కోట్ల రూపాయల రుణాలు మాఫీ చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు బాగుపడతాయని భావిస్తే.. గత పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఈ సమాజంలో ఇంకా వివక్ష కొనసాగుతుందని దానికి ఉదాహరణే ఇటీవల రాజస్థాన్ సీఎల్పీ నాయకుడికి జరిగిన సంఘటనేనని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జైహింద్ గౌడ్, చామకూర రాజు, కోల జనార్దన్, ఉపేంద్ర, కేవీ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, బొమ్మ రఘురాంనేత, దాము, మహేందర్ యాదవ్, జాజుల లింగంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 'సంస్కృతం'ను ప్రవేశపెట్టే ఆలోచనను మానుకోవాలి

### టీజీఎల్‌ఏ రాష్ట్ర అధ్యక్షుడు కనకచంద్రం



హస్తినాపురం: తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు సబ్జెక్టుకు పోటీగా సంస్కృతం సబ్జెక్టును ద్వితీయ భాషగా ప్రవేశపెట్టే ఆలోచనను ఇంటర్ బోర్డు కమిషనర్ మానుకోవాలని తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సి.హెచ్. కనకచంద్రం అన్నారు. శుక్రవారం హస్తినాపురంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కనకచంద్రం మాట్లాడుతూ... ఆర్‌జేడీ సంస్కృతం సబ్జెక్టును ద్వితీయ బాషగా ప్రవేశపెట్టాలని ఉత్తర్వులను ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే ఆ ఉత్తర్వులను నిలిపేయాలని డిమాండ్ చేశారు. కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పోస్టులను మంజూరు చేయాలని ఇంటర్ బోర్డు సెక్రటరీకి వినతి పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. దేశంలో కేంద్ర ప్రభుత్వం, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు తమ మాతృభాష కోసం అధిక ప్రాధాన్యం ఇస్తున్న తరుణంలో మన రాష్ట్రం మాతృభాషకు గొడ్డలి పెట్టులాంటి నిర్ణయాన్ని తీసుకోవడం విచారకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మన మాతృభాష తెలుగును రక్షించుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపక సంఘాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా సంస్కృత భాషను ప్రవేశపెడితే ఉద్యమిస్తామని హెచ్చరించారు. కొత్తగా వచ్చిన 23 కళాశాలలో ప్రిన్సిపాల్, అధ్యాపక పోస్టులను వెంటనే మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వెంకటకృష్ణారెడ్డి, యాదాద్రి జిల్లా అధ్యక్షులు మెరుగు లింగయ్య, కరీంనగర్, సిద్దిపేట జిల్లాల ప్రధాన కార్యదర్శులు వెంకటరాజిరెడ్డి, దరిపల్లి నగేశ్ తదితరులు పాల్గొన్నారు.